
MRR 69 TV

అవినీతిపై అక్షర సమరం

# మన అంకుశం

సంచలన సాయంకాలం దినపత్రిక




ఎడిటర్ : మచ్చా రామలింగారెడ్డి | సంపుటి : 6 | సంచిక : 9 | సోమవారం 5 జనవరి 2026 | పేజీలు : 4 | వెల : 3/-

# ప్రపంచంలో 10 కోట్ల మంది తెలుగు మాట్లాడేవారున్నారు








**అంకుశం ప్రత్యేక ప్రతినిధి గుంటూరు**

ప్రపంచంలో 10 కోట్ల మంది తెలుగు మాట్లాడేవారు ఉన్నారని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. గుంటూరులో జరుగుతున్న 3వ ప్రపంచ తెలుగు మహాసభకు సీఎం చంద్రబాబు సోమవారం హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. మాతభాషకు ఇచ్చే గౌరవ వందనమే ప్రపంచ తెలుగు మహాసభలు. తెలుగువారి ఆత్మగౌరవాన్ని చాటి చెప్పిన ఎన్టీఆర్ పేరుతో వేదిక ఏర్పాటు చేయడం ఆనందంగా ఉంది. వందలాది భాషలు ఉన్నా... కేవలం ఆరు భాషలకు ప్రాచీన హోదా - మిగతా3లో








# మధ్యవర్తిత్వంతో పరిష్కరించుకోండి



- పోలవరం-నల్లమల్లసాగర్ ప్రాజెక్ట్‌పై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు
- తదుపరి విచారణను వచ్చే సోమవారానికి వాయిదా
- సమగ్ర విచారణ కోసం సివిల్ సూట్ ఫైల్ చేయమని సూచన
- కేంద్ర ప్రభుత్వ కమిటీకి తెలంగాణ ప్రభుత్వ అభ్యర్థనలను పరిశీలించి, అవసరమైతే ప్రాజెక్టును ఆపే నిర్ణయాధికారాన్ని ఇస్తాం.
- మధ్యవర్తిత్వం ద్వారా పరిష్కరించుకుని అవకాశం ఇచ్చారు

**అంకుశం ప్రత్యేక ప్రతినిధి ఢిల్లీ**

పోలవరం-నల్లమల్లసాగర్ ప్రాజెక్ట్ విషయంలో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రాజెక్ట్‌పై మధ్యవర్తిత్వం ద్వారా పరిష్కరించుకునేందుకు ప్రయత్నించండి అంటూ ఏపీ, తెలంగాణ రాష్ట్రాలకు సూచించారు. అనంతరం, కేసు తదుపరి విచారణను వచ్చే సోమవారానికి వాయిదా చేశారు. కాగా, నిబంధనలకు విరుద్ధంగా చేపట్టిన పోలవరం-నల్లమల సాగర్ ప్రాజెక్టుపై స్టే ఇవ్వాలని తెలంగాణ ప్రభుత్వం తరపున సీనియర్ న్యాయవాది అభిషేక్ సింఘ్వీ కోరారు. ఈ ప్రాజెక్టుతో గోదావరిలో తమ వాటా తగ్గుతుందని తెలంగాణ ప్రభుత్వం వాదిస్తోంది. ఈ నేపథ్యంలో ప్రాజెక్ట్‌కు సంబంధించి మూడు పరిష్కారాలను సుప్రీంకోర్టు సూచించింది. సమగ్ర విచారణ కోసం సివిల్ సూట్ ఫైల్ చేయమని సూచన కేంద్ర ప్రభుత్వ కమిటీకి తెలంగాణ ప్రభుత్వ అభ్యర్థనలను పరిశీలించి, అవసరమైతే ప్రాజెక్టును ఆపే - మిగతా3లో

# కవిత కొత్త పార్టీ జాగృతి!



- రాజకీయంగా అందరూ మద్దతు ఇవ్వండి
- త్వరలోనే పార్టీ విధివిధానాలను ప్రకటిస్తా

**అంకుశం ప్రత్యేక ప్రతినిధి హైదరాబాద్**

ఎమ్మెల్సీ కవిత కొత్త పార్టీ పెట్టబోతున్నారా? అంటే అవుననే సమాధానం చెప్పారు కవిత. సోమవారం నాడు శాసనమండలి నుంచి బయటకు వచ్చిన తరువాత గన్‌పార్క్ వద్ద మీడియాతో మాట్లాడారు కవిత. కొత్త పార్టీ పెట్టబోతున్నట్లు ప్రకటించారు. తన నేతృత్వంలో నడుస్తున్న జాగృతి సంస్థనే కొత్త పార్టీగా - మిగతా3లో

## 'ఆదరణ3' పథకం ద్వారా ఆధునిక పనిముట్లు

### బీసీ కార్పొరేషన్లకు పూర్వ వైభవం తెస్తాం

### బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత



**అంకుశం ప్రత్యేక ప్రతినిధి విజయవాడ**

'ఆదరణ3' పథకం ద్వారా సాంకేతికతతో కూడిన ఆధునిక పనిముట్లు పంపిణీ చేయనున్నట్లు రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత, జౌళి శాఖామాత్యులు ఎస్.సవిత తెలిపారు. విజయవాడ రూరల్ గొల్లపూడి బీసీ సంక్షేమ భవన్ లో సోమవారం ఏపీ బెస్త సంక్షేమ అభివద్ధి కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ గా బొమ్మన్ శ్రీధర్, డైరెక్టర్లు ,బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత సమక్షంలో ప్రమాణ స్వీకారం చేశారు. కార్యక్రమంలో తొలుత వ్యాస మహర్షి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి సవిత మాట్లాడుతూ.. బీసీ కార్పొరేషన్లకు గతంలో ఎన్నడూ లేనివిధంగా పూర్వ వైభవం తీసుకువచ్చి జనాభా దామాషా ప్రకారం నిధులు - మిగతా3లో

## మారిషస్ అధ్యక్షుడితో సీఎం చంద్రబాబు భేటీ

**(అంకుశం, గుంటూరు, జనవరి 5):**

మారిషస్ అధ్యక్షుడు ధరమ్ బీర్ గోకుల్ తో సీఎం చంద్రబాబు మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. 3వ ప్రపంచ తెలుగు మహాసభలకు హాజరైన ముఖ్యమంత్రి... ఆ కార్యక్రమం అనంతరం మారిషస్ అధ్యక్షుడితో భేటీ అయ్యారు. సీఎం చంద్రబాబు, మారిషస్ అధ్యక్షుడు వివిధ అంశాలపై చర్చించుకున్నారు. ఏపీలో చేపట్టిన అభివద్ధి కార్యక్రమాలను సీఎం చంద్రబాబు మారిషస్ అధ్యక్షుడు ధరమ్ బీర్ గోకుల్ కు వివరించారు. ఈ సందర్భంగా మారిషస్ లో నివసిస్తున్న తెలుగు వారి యోగక్షేమాలను ముఖ్యమంత్రి చంద్రబాబు అడిగి తెలుసుకున్నారు. గతంలో మారిషస్ లో సీఎం చంద్రబాబు పర్యటించిన రోజులను ఆ దేశ అధ్యక్షుడు ధరమ్ బీర్ గోకుల్ గుర్తు చేసుకున్నారు. 3వ ప్రపంచ తెలుగు మహా సభలకు హాజరయ్యేందుకు మారిషస్ అధ్యక్షుడు ఏపీలో పర్యటిస్తున్నారు.



# 50 నియోజకవర్గాల్లో హైకమాండ్‌కు ట్రబుల్స్

**విజయవాడ :** వైసీపీలో డిఫరెంట్ సినారియో. కొందరు లీడర్లు సైలెంట్ మోడ్‌లో ఉంటే.. మరికొందరు ఇప్పటి నుంచే టికెట్ రేసులో రచ్చకెక్కుతున్నారు. డబుల్స్‌తో.. వైసీపీ హైకమాండ్‌కు ట్రబుల్స్ తప్పట్లేదు. ఈ సమస్య పెద్దగానే ఉంది.. ఒకే నియోజకవర్గంలో ఇద్దరు, ముగ్గురు నేతల మధ్య పోటీ క్యాడర్‌ను అయోమయంలో పడేస్తుంది. ఒక్కటి కాదు రెండు కాదు ఏకంగా 50 నియోజకర్గాల కుంపట్లు.. వైసీపీ పెద్దలకు తలనొప్పిగా మారాయట. వర్గపోరుకు జగన్ ఎలా చెక్ పెట్టబోతున్నారు? నేతలకు సీట్లు ఎలా అడ్జస్ట్ చేయబోతున్నారు?గతమంతా ఓ లెక్క. 2024 నుంచి ఇంకో లెక్క అన్నట్లు ఉంది వైసీపీ పరిస్థితి. అసెంబ్లీ ఎన్నికల్లో ఓడినప్పటి నుంచి ఫ్యాన్ పార్టీ డిఫరెంట్ సిచ్యువేషన్స్‌ను ఫేస్ చేస్తోంది. ఓవైపు సైలెంట్ అయిన నియోజకవర్గ ఇంచార్జ్‌లు.. మరోవైపు అయోమయంలో క్యాడర్..యాక్టీవ్‌గా లేని అధిష్టానం అన్నట్లుగా..అంతా గజిబిజి గందరగోళం అన్నట్లుగా ఉందట సీన్. ఇది చాలదన్నట్లు..అసలే ప్రతిపక్షంలో ఉన్నామంటే.. చాలా నియోజకవర్గాల్లో వర్గపోరు హెడెక్‌గా మారిందట.

50 నియోజకవర్గాల్లో ఆధిపత్య పోరు..కొన్ని నియోజకవర్గాల్లో మాత్రం ఇప్పటినుంచే టికెట్ ఫైట్ నడుస్తోంది. రాబోయే ఎన్నికల్లో ఫ్యాన్ పార్టీ అభ్యర్థిగా బరిలోకి దిగేందుకు గ్రౌండ్ ప్రిపేర్ చేసుకుంటున్నారు నేతలు. నియోజకవర్గ ఇంచార్జ్ బాధ్యతల కోసం ఓవైపు.. తాము రేసులో ఉన్నామని చెప్పుకునేందుకు నేతలు ఆరాటపడుతున్నారట. పోటాపోటీగా యాక్టివిటీ చేస్తూ..క్యాడర్‌ను డైలమాలో పడేస్తున్నారట. దాదాపు 50 నియోజకవర్గాల్లో నేతల ఆధిపత్య పోరు హైకమాండ్‌కు తలనొప్పులు తెచ్చి పెడుతోందట. 2024 ఎన్నికలకు ముందు భారీగా నియోజకవర్గ ఇంచార్జ్‌లను మార్చేశారు జగన్. ఆ మార్పులతో వైసీపీ అనుకున్న రిజల్ట్ సాధించకపోగా..వ్యతిరేక ఫలితాలు చవి చూడాల్సి వచ్చింది. ఆ మార్పులతో ఇప్పటికీ సమస్యలు కొనసాగుతూనే ఉన్నాయి. ఒకే నియోజకవర్గంలో ఇద్దరు, ముగ్గురు నేతలు పోటీ పడుతున్నారు. వారి మధ్య పోటీని కంట్రోల్ చేయడానికి డీలిమిటేషన్ అస్త్రం తీసుకొస్తున్నారు అధినేత జగన్.ఏపీలో నియోజకవర్గాల పెంపుపై ఆశావహులు చాలానే ఆశలు పెట్టుకున్నారు. ఇక వైసీపీలో అయితే ఆ లిస్ట్ చాలానే ఉంది. చాలా వరకు నియోజకవర్గాల్లో ఇద్దరు నేతలు..కొన్నిచోట్ల



ముగ్గురు లీడర్లు పోటీ పడుతున్నారు. ఇంచార్జ్ ఒకరికి మాత్రమే అవకాశం ఉన్నా..మిగిలిన వాళ్లు సెకండ్ పవర్ సెంటర్‌గా తయారవుతున్నారు. దీంతో పార్టీ క్యాడర్, నియోజకవర్గ స్థాయి నుంచి మండల, గ్రామస్థాయి నేతలు ఎటూ తేల్చుకోలేని అయోమయ పరిస్థితుల్లో ఉన్నారు. లీడర్ల టికెట్ ఫైట్‌తో వైసీపీలో రాజకీయ రచ్చకు రోడ్డెక్కుతోంది. 2024 ఎన్నికలకు ముందు నియోజకవర్గాల ఇంచార్జులను పెద్ద ఎత్తున మార్పులు, చేర్పులు చేశారు జగన్. దీంతో చాలామందికి పోటీకి అవకాశం లేకుండా పోయింది. కొత్త వారికి అవకాశాలు వచ్చాయి. కొందరికి స్థాన చలనాలు కలిగాయి. అయితే ఎన్నికల్లో ఓటమితో ఇప్పుడు ఆ మార్పులే తలనొప్పిగా మారాయి. పాత కొత్త ఇంచార్జ్‌లు ఒకే నియోజకవర్గంలో రాజకీయం చేస్తున్నారు. వీరికి తోడు కొత్తగా పోటీ చేయ్యాలనుకునే వారు యాడ్ అవుతున్నారు. దీంతో ఆయా నియోజకవర్గాల్లో ఇంచార్జ్ కోసం ద్విముఖ త్రిముఖ పోటీ నడుస్తుంది.ఒకరు ఫిర్యాదులు, పైచేయి సాధించడం కోసం చేస్తున్న ఫీట్లు చూస్తూ పార్టీ క్యాడర్ ఎవరివైపు నడవాలో తెలియడం లేదంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల ఇలాంటి ఫిర్యాదులు, పంచాయితీలు తాడేపల్లికి ఎక్కువగా వస్తున్నాయట. అయితే వీటిపై అధినేత జగన్ నేరుగా నేతలను పిలిపించి మాట్లాడుతున్నారట. ఎక్కడెక్కడైతే ఇద్దరు, ముగ్గురు నేతలు టికెట్ కోసం పోటీ పడుతున్నారో..వాళ్లందరిపైనా డీలిమిటేషన్ అస్త్రం వాడుతున్నారట జగన్. విభేదాలతో మొదటికే మోసం వస్తుందని.. కలిసి పని చేసి పార్టీని బలోపేతం చెయాలని కోరుతున్నారట.కొత్తగా నియోజకవర్గాలు పెరుగుతున్నాయి.. అందరికీ అవకాశాలు వస్తాయని భరోసా కల్పిస్తున్నారట జగన్. ఇప్పట్లో నియోజకవర్గ ఇంచార్జ్‌లను మార్చే ఆలోచన తనకు లేదని..విభేదాలు పెట్టుకుంటే క్యాడర్ ఇబ్బంది పడతారని లీడర్లకు దిశానిర్దేశం చేస్తున్నారట. ఇక మహిళలకు సీట్లు పెరుగుతాయని.. ఎవరూ ఆందోళన పడాల్సిన అవసరం లేదని క్లాస్ తీసుకుంటున్నారట జగన్. డీలిమిషన్ అయితే సరే కాకపోతే ఈ డబుల్స్‌తో వస్తున్న ట్రబుల్స్‌ను ఎలా డీల్ చేస్తారో చూడాలి.

# ఏపీలో స్థానిక పోరు ఇంట్రెస్టింగ్

**విజయవాడ :** తెలంగాణలో లోకల్ ఫైట్ అయిపోయింది. నెక్ట్స్ ఏపీలో స్థానిక సమరానికి సమయం ఆసన్నమైందన్న టాక్ వినిపించింది. దీంతో ఏపీలోనూ స్థానిక ఎన్నికల న్యూస్ హాట్ టాపిక్ అయింది. స్టేట్ ఈసీ రివ్యూస్ లోకల్ బాడీ పోల్స్‌పై అప్డేట్స్ కమింగ్ అప్ అన్నట్లుగా మార్చేశాయికానీ ఏపీలో పంచాయతీ పోరుకు ఇంకా టైమ్ పట్టబోతోందట. ఏపీలో స్థానిక పోరు ఇంట్రెస్టింగ్‌గా మారింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 18 నెలలు అవుతుంది. సరిగ్గా ఇదే టైమ్‌లో లోకల్ బాడీస్ గడువు కూడా దగ్గర పడుతోంది. దీంతో స్థానిక సమరంపై కూటమి సర్కార్ ఫోకస్ పెట్టిందన్న టాక్ వినిపించింది.. న్యూఇయర్ స్టార్టింగ్‌లోనే పంచాయతీ ఎలక్షన్స్‌కు వెళ్లేందుకు ప్లాన్ చేస్తోందని కూడా ప్రచారం జరిగింది. స్టేట్ ఈసీ రివ్యూలు కూడా ఏపీలో లోకల్ ఫైట్‌పై ఆసక్తిని పెంచేశాయి. కట్ చేస్తే ఏపీలో ఇప్పట్లో పంచాయతీ ఎన్నికల పోరు జరిగే అవకాశం కనిపించడం లేదంటున్నారు. గడువుకంటే ముందే పంచాయతీ ఎన్నికలు పెట్టాలని ప్రభుత్వం భావించినా, కొన్ని కారణాల వల్ల ఇప్పట్లో ఎన్నికలు నిర్వహించే పరిస్థితి లేదట.పంచాయతీల పునర్విభజన, విలీనం పూర్తికాకపోవడం ఎన్నికల నిర్వహణకు అడ్డుగా మారిందంటున్నారు. వచ్చేనెల 2వ తేదీ నుంచి జనగణన ప్రారంభమవుతున్నందున పంచాయతీల విభజన జరగడం లేదని, దాంతో లోకల్ ఫైట్ ఆలస్యమయ్యే అవకాశం ఉందంటున్నారు.ఏపీలో పంచాయతీ పాలకవర్గాలకు 2026 ఏప్రిల్ 2వ తేదీ వరకు గడువు ఉంది. పాలకవర్గాల పదవీకాలం పూర్తయిన వరకు ఆ పంచాయతీ పరిధిలో మార్పులు, చేర్పులు చేయడం చట్టపరంగా కుదరదని చెబుతున్నారు. దీంతో జనవరిలో ఎన్నికలు నిర్వహించాలన్న ప్రభుత్వ ఆలోచన మార్చుకుని..పంచాయతీల పాలకవర్గాల గడువు ముగిసిన తర్వాతే ఎన్నికలు పెట్టాలని నిర్ణయానికి వచ్చిందట.ప్రభుత్వ ఆలోచనల ప్రకారం వచ్చే ఏడాది జూన్ లేదా జులై నెలల్లోనే పంచాయతీ ఎన్నికలు జరిగే అవకాశం ఉందని అంటున్నారు. వాస్తవానికి మూడు నెలలు ముందుగా



అంటే జనవరిలోనే ఎన్నికల నిర్వహణకు ప్రభుత్వం కసరత్తు మొదలుపెట్టింది. రాష్ట్ర ఎన్నికల సంఘానికి సూచనలు కూడా ఇచ్చింది. స్టేట్ ఈసీ కూడా ఎన్నికల సన్నాహాలు స్పీడప్ చేసింది. జనవరిలో ఎన్నికల నిర్వహణకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపింది. అయితే కొన్ని రాజకీయ అంశాలు..మరికొన్ని టెక్నికల్ అంశాలు..పంచాయతీ పోరును లేట్ చేస్తుందన్న టాక్ వినిపిస్తోంది.ప్రభుత్వంలో పంచాయతీ పాలకవర్గాలు ఉన్నంతకాలం మార్పులు చేయరాదని చట్టం చేశారు. ప్రస్తుతం పంచాయతీల పునర్విభజనకు ఈ చట్టమే అడ్డంకిగా మారిందట. గత ఎన్నికల్లో వైసీపీ సర్పంచ్‌లను ఏకపక్షంగా గెలుచుకుంది. ఇప్పుడు కూటమి కూడా అదే స్థాయిలో విజయం సాధించాలని ప్లాన్ చేస్తోంది.ఇందుకోసం కొన్ని రాజకీయ నిర్ణయాలు తీసుకోవాలని ప్రభుత్వానికి టీడీపీ, జనసేన నేతల నుంచి ప్రతిపాదనలు వెళ్లాయట. కొన్ని పంచాయతీల్లో విపక్షం బలంగా ఉండటంతో వాటిని రెండుగా విడగొట్టడం లేదా దగ్గరలోని మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో విలీనం చేయాలనే ప్రతిపాదన ఉందన్న గుసగుసలు వినిపిస్తున్నాయి. ఇలా రాష్ట్రవ్యాప్తంగా 150 ప్రపోజల్స్ వచ్చినట్లు చెబుతున్నారు. ప్రభుత్వం ఈ ప్రతిపాదనలకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చినట్లు తెలుస్తోంది.ప్రభుత్వం చేసిన చట్టంతో న్యాయ వివాదాలు తలెత్తే అవకాశం ఉండటంతో..ఏప్రిల్ 2వరకు వెయిట్ చేయాలని ప్రభుత్వం భావిస్తోందట. అప్పటి స్టేట్ ఈసీకి కొత్త కమిషనర్ వస్తాడని..కొత్త కమిషనర్ ద్వారానే ఎన్నికలు పెట్టాలనేది కూడా ఓ ఆలోచన అంటున్నారు. ఏదేమైనా ఏపీలో పంచాయతీ పోరు జూన్ లేదా జులైలోనే జరిగే అవకాశం ఉందన్న టాక్ అయితే బలంగా వినిపిస్తోంది.

# కనిపించని టెన్షన్‌లో పయ్యావుల

**అనంతపురం :** ఆంధ్రప్రదేశ్ ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ అధికారంలోకి వచ్చిన తర్వాత పెద్దగా యాక్టివ్ గా లేరు. ఆయనకు ఆర్థిక శాఖ అప్పగించడంతో పెద్దగా బయట కనపించడం లేదు. అలాగే విపక్షాల విమర్శలపై కూడా పయ్యావుల కేశవ్ పెద్దగా స్పందించడం లేదు. తన పని తాను చేసుకుపోతున్నారు. ప్రతి నెల మొదటి తారీఖు వచ్చే సరికి రుణాలు తీసుకు వచ్చే బాధ్యతతో పాటు అనేక రకాలమైన వత్తిళ్లతో ఆయన కొంత పాలనాపరంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలిసింది. అందుకే పయ్యావుల కేశవ్ పెద్దగా గతంలో మాదిరిగా యాక్టివ్ గా లేరని అంటున్నారు. పయ్యావుల తాను చూసే శాఖకు తాను తగిన న్యాయం చేయలేకపోతున్నానన్న ఆవేదనను కూడా సన్నిహితుల వద్ద వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది.కేశవ్ తెలుగుదేశం పార్టీలో ఓ సీనియర్ లీడర్. దశాబ్దాలుగా ఉమ్మడి రాష్ట్రంలోను పార్టీలో కీలక నేతగా ఎదిగారు. అయితే పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఆయన ఓడిపోతుంటే పార్టీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఆయన విజయాలు సాధిస్తూ వస్తున్నారు. పయ్యావుల పార్టీ ప్రతిపక్షంలో ఉన్న 2004, 2009 ఎన్నికల్లో మాత్రం



విజయం సాధించారు ఆయన 1999, 2014లో తెలుగుదేశంపార్టీ అధికారంలోకి వచ్చినప్పుడు ఓడిపోయారు. 2014లో ఓడిపోయినా ఆయన ఎమ్మెల్సీ అయ్యారు. తెలుగుదేశం పార్టీ అధికారంలో లేనప్పుడు పయ్యావుల కేశవ్ గొంతు బలంగా వినిపించేది. ఆయన పీఏసీ ఛైర్మన్ గా ఉండి కూడా 2019 లో తన గళాన్ని ప్రభుత్వానికి వ్యతిరేకంగా వినిపించడంలో ఎక్కడా తగ్గలేదు. 2024 లో ఆయన గెలిచి.. పార్టీ గెలవడంతో చంద్రబాబు నాయుడు కీలకమైన ఆర్థిక శాఖను పయ్యావుల కేశవ్ కు అప్పగించారు.పయ్యావుల కేశవ్ కు పద్దుల టెన్షన్ ఎక్కువగా ఉంది. ఈసారి చంద్రబాబు నాయుడు సంక్షేమం, అభివృద్ధి సమానంగా తీసుకెళుతున్నారు. దీంతో రెండింటికీ నిధుల సర్దుబాటుకే సమయం సరిపోతుంది. ఎక్కువ సార్లు పయ్యావుల కేశవ్ ఢిల్లీలో పర్యటిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన నిధులతో పాటు రుణాలకు సంబంధించిన అనుమతులు కూడా పొందాల్సి ఉంటుంది. ఒకవైపు చంద్రబాబు, లోకేశ్ లు ఢిల్లీ వెళ్లి నిధుల కోసం తిరుగుతున్నా, పయ్యావుల కేశవ్ పై ఆర్థిక మంత్రిగా బాధ్యత ఉండటంతో ఆయన ఎక్కువ టెన్షన్ పడుతున్నట్లు తెలిసింది. పయ్యావుల అధికారంలో ఉన్నప్పుడు కంటే ప్రతిపక్షంలో ఉన్నప్పుడే యాక్టివ్ గా ఉన్నారన్నది పార్టీ నేతలు సయితం అంగీకరిస్తున్న విషయం. పయ్యావుల పద్దుల టెన్షన్ ఈ టెర్మ్ అంతా కొనసాగే అవకాశముంది. అందుకే చంద్రబాబు కూడా పయ్యావుల విషయంలో చూసీచూడనట్లు వదిలేస్తున్నారని వినికిడి.

## ప్రపంచంలో 10 కోట్ల మంది తెలుగు మాట్లాడేవారున్నారు

-మొదటిపేజీ తరువాయి

లభించింది.. అందులో తెలుగు ఉండడం గర్వకారణం. ప్రపంచంలో 10 కోట్ల మంది తెలుగు మాట్లాడుతున్నారు. ఈ సమావేశానికి కూడా 40 దేశాల నుంచి ప్రతినిధులు రావడం హర్షించదగ్గ విషయం. కవిత్రయం నుంచి అష్టదిగ్గజాల వరకు, గురజాడ నుంచి శ్రీశ్రీ, దాశరధి వరకు ఎందరో మహానుభావులు తెలుగు భాష కోసం పని చేశారు... తెలుగు వైభవం చాటారు. వేమన, సుమతీ, భాస్కర పద్యాలు మరిచిపోలేం. పిల్లలకు తెలుగు భాష పట్ల మమకారం పెంచేలా చేయాలి... తెలుగు భాష ఎక్కడికీ పోదు... శాశ్వతంగా ఉంటుంది. అన్నమయ్య, వెంగమాంబ, మొల్ల వంటి వారు భక్తి మార్గంలోనూ తెలుగుకు వెలుగు తెచ్చారు. విశ్వనాథ సత్యనారాయణ, సినారె, రావూరి భరద్వాజ వంటివారికి జ్ఞానపీఠ అవార్డులు వచ్చాయి. తెలుగును గ్రాంథిక భాష నుంచి వ్యవహారిక భాషకు తెచ్చేందుకు గిడుగు రామ్మూర్తి చేసిన కషిని ఎన్నటికీ మరువలేం. నేను తెలుగువాడిని... నాది తెలుగుదేశం అని చాటిచెప్పిన ఎకైక నాయకుడు నందమూరి తారక రామారావు. తెలుగు వారిని మద్రాసీలని పిలిచే రోజుల్లో తెలుగు వారి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన నాయకుడు ఎన్టీఆర్.

ఎ తెలుగు వారికి ప్రత్యేక రాష్ట్రం ఉండాలని పోరాడి మరణించిన అమరజీవి పొట్టిశ్రీరాములను మరువలేం. రెండు తెలుగు రాష్ట్రాలను కలిపేందుకు... పదవిని త్యాగం చేసిన బూర్గుల కష్ణారావు ఎప్పుడూ గుర్తుంటారు. దేశంలో ఆర్థిక సంస్కరణలు తెచ్చిన పీవీ నరసింహారావు మన తెలుగువాడే. మన భాష, యాస, సంధులు, సమాసాలు, సామెతలు, పొడుపు కథలు మనకే ప్రత్యేకం. అందుకే దేశ భాషలందు తెలుసు లెస్స అని శ్రీకృష్ణ దేవరాయులు తెలుగు భాషను కీర్తించారని వెల్లడించారు.

## 'ఆదరణ3' పథకం ద్వారా ఆధునిక పనిముట్లు

-మొదటిపేజీ తరువాయి

కేటాయిస్తామన్నారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా బీసీ కార్పొరేషన్లకు పూర్వ వైభవం తీసుకొస్తామన్నారు. జనాభా దామాషా ప్రకారం నిధులు కేటాయిస్తామని మంత్రి తెలిపారు. త్వరలోనే 'ఆదరణ3' పథకాన్ని ప్రారంభించి, ఆధునిక పనిముట్లు,టెక్నాలజీని అందిస్తామని చెప్పారు. స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు స్ఫూర్తితో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్ర మంత్రి నారా లోకేష్ బీసీల కష్టాలను పాదయాత్రలో స్వయంగా తెలుసుకున్నారని కొనియాడారు. రాష్ట్రం కోసం, భావితరాల భవిష్యత్తు కోసం ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు కలిసి కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారని తెలిపారు. గత ఐదేళ్ల పాలనలో అక్రమ కేసులు, వేధింపులు జరిగాయని, బీసీలకు తీవ్ర అన్యాయం జరిగిందని అన్నారు. అమరావతి రాజధాని పనులు, పోలవరం ప్రాజెక్టు పనులు వేగవంతం చేస్తున్నామని తెలిపారు. పల్లె పండుగ ద్వారా గ్రామాల్లో ఎన్‌ఆర్‌జిఎస్ నిధులతో రహదారుల నిర్మాణం చేపట్టామన్నారు. పర్యాటక, పారిశ్రామిక రంగాల అభివద్ధిపై దష్టి పెడుతున్నామన్నారు. మత్స్యకారుల ధైర్యాన్ని అభినందిస్తూ, వారి వేట విరామ సమయంలో భతిని రూ. 10,000 నుండి రూ. 20,000 కు పెంచామని, ప్రమాద బీమాను రూ.5 లక్షల నుండి రూ. 10 లక్షలకు పెంచినట్లు గుర్తుచేశారు. బీసీ హాస్టళ్లు, గురుకులాల ఆధునికీకరణ జరుగుతోందని, మెగా డిఎస్సీ ద్వారా బీసీ వర్గాలకు చెందిన వారికి ఎక్కువ ప్రయోజనం చేకూరిందని తెలిపారు. తల్లికి వందనం పథకం ద్వారా ఇంట్లో ఎంతమంది పిల్లలున్నా అందరికీ ఆర్థిక సాయం అందిస్తున్నామని చెప్పారు. స్వర్ణాంధ్ర 2047 లక్ష్యంగా రాష్ట్రాన్ని అగ్రపథంలో నిలపాలన్నదే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు లక్ష్యమని దీనిలో భాగంగా అందరూ కలిసికట్టుగా పని చేయాలని పిలుపునిచ్చారు. ప్రతీ ఎకరాకు సాగునీరు అందించడంతో పాటు పరిశ్రమల స్థాపనతో పారిశ్రామిక వద్ధి సాధించే విధంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. అంతకుముందు డైరెక్టర్లుగా బెస్త పవన్ కుమార్, బెస్త శ్రీనివాసులు, బెస్త మల్లికార్జున,బెస్త మనోహర్, చంద్రశేఖర్, కరిమద్దెల భాస్కర్ రావు, కొడిపర్తి శ్రీధర్, మల్లె వెంకట సుబ్బయ్య, పి. అమరావతి, పి. తిరుమగళ్, పళని బొమ్మన, బెస్త రామాంజనేయులు, సిహెచ్ సోమయ్య, టి. జి. రమేష్ బాబు లు ప్రమాణ స్వీకారం చేశారు. కార్యక్రమంలో మత్స్యకార కార్పొరేషన్ ఛైర్మన్ కొల్లు పెద్దిరాజు, అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ ఛైర్మన్ చిలకలపూడి పాపారావు, ఆఫ్కాఫ్ మాజీ ఛైర్మన్ కొండూరు పాల్ శెట్టి, బెస్త సామాజిక వర్గానికి చెందిన ప్రతినిధులు హాజరయ్యారు.

## జల వివాదాలను సామరస్యంతో పరిష్కరించుకుందాం

-మొదటిపేజీ తరువాయి

ఆశ్రయించిన నేపథ్యంలో చంద్రబాబు వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

ప్రతి ఏటా 3,000 టీఎంసీల గోదావరి జలాలు సముద్రంలో వృథాగా కలుస్తున్నాయని, గతేడాది కృష్ణా, గోదావరి నుంచి ఏకంగా 6,282 టీఎంసీల నీరు సముద్రంపాలైందని చంద్రబాబు గుర్తుచేశారు. ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్‌లోని నదులన్నింటినీ అనుసంధానం చేయాల్సిందేనని, కృష్ణా-గోదావరి నదుల అనుసంధానం ప్రాజెక్టును కచ్చితంగా పూర్తి చేస్తామని ఆయన స్పష్టం చేశారు. గోదావరిలో పుష్కలంగా ఉన్న నీటిని తెలంగాణ వినియోగించుకుని కాళేశ్వరం ప్రాజెక్టు కట్టుకున్నప్పుడు కూడా ఆంధ్రప్రదేశ్ ఎలాంటి అభ్యంతరం చెప్పలేదని అన్నారు. తెలుగు ప్రజలంతా ఐక్యంగా ఉండాలన్నదే తన ఆకాంక్ష అని, రెండు రాష్ట్రాల మధ్య నీటి వివాదాలను శాశ్వతంగా పరిష్కరించడమే తన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఎన్టీ రామారావు అనేక ప్రాజెక్టులు చేపట్టి సాగునీటి వ్యవస్థకు బాటలు వేశారని చంద్రబాబు కొనియాడారు. నాగార్జున సాగర్ జలాలను సద్వినియోగం చేసుకునేందుకు ఎన్టీఆర్ ఎస్ఎల్‌బీసీ, ఎస్ఆర్‌బీసీ కాలువలు నిర్మించారని గుర్తుచేశారు. ఆ తర్వాత తాను ముఖ్యమంత్రిగా కల్వకుర్తి, నెట్టెంపాడు వంటి ప్రాజెక్టులను పూర్తి చేశానని తెలిపారు. కృష్ణా డెల్టా ఆధునికీకరణతో నీటిని ఆదా చేసి, తెలంగాణకు 20 టీఎంసీల నీటిని కేటాయించి భీమా లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును పూర్తి చేశామని వివరించారు. గోదావరి నదిపై అలీ సాగర్, దేవాదుల లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలను కూడా చేపట్టామని తెలిపారు.

## ఫారిన్ టూరులో టీడీపీ నేతలు

**గుంటూరు :** ఎంత పెద్దవారికైనా వారికంటూ ఒక కుటుంబం, జీవితం ఉంటుంది. అది కాదనలేని సత్యం కూడా. అయితే ప్రజా జీవితంలో ఉన్నవారు కుటుంబాలతో ఎక్కువ సమయం గడపలేరు. రాజకీయ పార్టీల అధినేతలు, ప్రభుత్వ అధినేతలు క్షణం తీరిక లేకుండా గడుపుతుంటారు. అటువంటివారు కుటుంబాలతో గడిపేది చాలా తక్కువ సమయం. అందుకే ఏడాదికి ఒకసారి.. ఆరు నెలలకు ఒకసారి కుటుంబాలతో ప్రశాంతంగా గడిపేందుకు విదేశాలకు వెళుతుంటారు. ఎందుకంటే రాష్ట్రంలో ఉన్న ఏదో ఒక కార్యక్రమం ఉండనే ఉంటుంది. అయితే తాజాగా ఏపీ సీఎం చంద్రబాబు కుటుంబ సమేతంగా విదేశాలకు వెళ్లారు. దానిపై రాజకీయ ప్రత్యర్థులు నెగిటివ్ ప్రచారం చేస్తున్నారు. అది ఒక తప్పుగా చిత్రీకరిస్తున్నారు. అయితే ఈ విషయంలో మీడియా అతిగా ప్రచారం చేస్తోంది. సోషల్ మీడియా అయితే లేనిపోని ప్రచారం చేస్తూ ఉంది.తెలుగు మీడియాలో ప్రాధాన్యతాంశాలు ఎప్పుడూ మారిపోతూ ఉంటాయి. ఒకసారి వారికి తప్పుగా అనిపిస్తుంది.. మరోసారి అదే ఒప్పుగా అనిపిస్తుంది. చంద్రబాబు తన కుటుంబంతో కలిసి విదేశాలకు వెళ్లారు. అంతకుముందే లోకేష్ తన భార్య, కుమారుడితో కలిసి విదేశాలకు వెళ్లారు. ప్రైవేట్ కార్యక్రమాల పేరిట తన కార్యాలయం నుంచి ఒక షెడ్యూల్ ప్రకటన విడుదల చేశారు. సీఎం చంద్రబాబు, ఆయన భార్య భువనేశ్వరి తో కలిసి ఆలస్యంగా బయలుదేరి విదేశాలకు వెళ్లారు. ఇప్పుడు కూడా విదేశీ పర్యటన అంటూ క్లారిటీ ఇచ్చారు. సీఎంవో నుంచి ప్రకటన కూడా వచ్చింది. అయితే దీనిని రాజకీయం చేయాలని చూస్తోంది ఒక సెక్షన్ ఆఫ్ మీడియా. అందులో ఏం తప్పు ఉందని మరో సెక్షన్ ఆఫ్ మీడియా చెబుతుండడం విశేషం. అయితే గతంలో జగన్ సీఎంగా ఉన్నప్పుడు విదేశీ పర్యటనలకు వెళితే ఇదే మీడియా వ్యతిరేకించేది. అదే మీడియా మద్దతుగా ప్రచారం చేసేది. కానీ ఇప్పుడు రివర్స్ గా మారింది. ఎందుకంటే రాజకీయ ప్రాధాన్యత అంశాలు మారాయి కాబట్టి.ఏ రంగంలోనైనా బిజీగా ఉంటే వారు కొంత బడలిక తీర్చుకునేందుకు కుటుంబాలతో సహా పర్యటనలకు వెళుతుంటారు. కొంతమంది ఆలయాలను సందర్శిస్తారు. మరికొందరు పర్యాటక ప్రాంతాలకు వెళ్తారు. అలా వెళ్లిన క్రమంలో కొంత ప్రశాంతత లభిస్తుంది అన్నది వాస్తవం. ఈ రాష్ట్రానికి ముఖ్య మంత్రి అయితే కుటుంబంతో గడపకూడదా? ఈ రాష్ట్ర మంత్రి అయితే వ్యక్తిగత పర్యటనలకు వెళ్ళకూడదా? అలానే అన్నట్టు ఉంది మీడియా ప్రవర్తన.

# నేటి తరానికి 'అనంత జీవితం' స్ఫూర్తిదాయకం

## – 26వ వర్ధంతిలో ప్రజాప్రతినిధులు, వైసీపీ నాయకులు






**అంకుశం న్యూస్ అనంతపురం, జనవరి 5 :**కరువుకు నిలయంగా ఉన్న అనంతపురం జిల్లాలో రైతాంగ సమస్యల పరిష్కారానికి అనంత వెంకటరెడ్డి చేసిన కృషి మరువలేనిదని పలువురు నాయకులు తెలిపారు. అనంతపురం జిల్లా రాజకీయ చరిత్రలో సుదీర్ఘ కాలం ప్రజాప్రతినిధిగా పని చేసిన అనంత వెంకటరెడ్డి జీవితం స్ఫూర్తిదాయకమని.. నేటి తరానికి ఆయన ఆదర్శప్రాయులని కొనియాడారు. సోమవారం అనంత వెంకటరెడ్డి 26వ వర్ధంతి సందర్భంగా ఎప్రజాప్రతినిధులు, వైఎస్ఆర్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అనంత అభిమానులు ఘనంగా నివాళి అర్పించారు. ముందుగా అనంతపురం ప్రభుత్వ సర్వజనాస్పత్రి ఎదుట ఉన్న అనంత వెంకటరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు. జోహార్.. అనంత వెంకటరెడ్డి అంటూ నినాదాలు చేశారు. అనంతరం సర్వజనాస్పత్రి వద్ద అన్నదానం చేపట్టారు. ఆ తర్వాత బుక్కరాయసముద్రం మండలం రోటరీపురం వద్ద ఉన్న ఘాట్‌కు వెళ్లి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా అనంత వెంకటరెడ్డి చేసిన సేవలను మాజీ మంత్రి సాకే శైలజానాథ్, ధర్మవరం మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి, ఎమ్మెల్సీ మంగమ్మ, జెడ్పీ చైర్‌పర్సన్ గిరిజమ్మ, వైసీపీ బీసీ సెల్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రమేష్ గౌడ్, పంచాయతీరాజ్ విభాగం రాష్ట్ర అధ్యక్షులు వెన్నపూస రవీంద్రారెడ్డి, మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్, వైసీపీ సీనియర్ నేత కేవీ రమణ కొనియాడారు. రాయలసీమ ప్రాంతం అంతా స్మరించుకోదగ్గ గొప్ప నాయకుడు అనంత వెంకటరెడ్డి అని తెలిపారు. ఈ రోజు కరువు నివారణ చర్యలు జిల్లాలో చేపడుతున్నారంటే దానికి ఆద్యులు అనంత వెంకటరెడ్డి అని గుర్తు చేశారు. హంద్రీనీవా సాధన కోసం అనంత వెంకటరెడ్డి అహర్నిశలు కృషి చేశారని తెలిపారు. అందుకోసమే వైఎస్ రాజశేఖరెడ్డి హంద్రీనీవా పథకానికి అనంత వెంకటరెడ్డి పేరు పెట్టారని, కానీ నేడు కూటమి ప్రభుత్వం అనంత వెంకటరెడ్డి పేరును తొలగించిందని విమర్శించారు. తొలి తరం సాగునీటి ప్రాజెక్టుల ఉద్యమ రథసారథి అనంత వెంకటరెడ్డి అని, అప్పులు బాధ తాళలేక చుక్కనీరు లేక రైతులు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితుల్లో అందరినీ కలుపుకుని ఉద్యమం చేశారని గుర్తు చేశారు. నిజాయితీ, విలువలతో కూడిన రాజకీయం చేసిన మనిషి ఈ ప్రాంతంలో పుట్టినందుకు మనమంతా గర్వపడాలని తెలిపారు. అనంత వెంకటరెడ్డి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా ఉండారన్నారు. అత్యంత వెనుకబడిన ప్రాంతాలకు ఆయన చేసిన కృషి ఎనలేనిదని, ఆయన చరిత్రలో నిలిచిపోతారని పేర్కొన్నారు. ఎంపీ, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీగా సుదీర్ఘ రాజకీయాల్లో ఉండి రాయలసీమ ప్రాంత సమస్యల పరిష్కారం కోసం పాటుపడ్డారన్నారు. నేటితరం రాజకీయ నాయకులకు ఆయన స్ఫూర్తిదాయులని తెలిపారు.

**ప్రజాసేవే పరమావధిగా రాజకీయాలు : అనంత**

రాజకీయాలంటే పదవులు అనుభవించడం, అధికారం చలాయించడం కాదు.. ప్రజలకు సేవ చేయడం అని అనంత వెంకటరెడ్డి తనయులు, వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి తెలిపారు. ఇదే విషయాన్ని తన తండ్రి నిత్యం తెలియజేసేవారన్నారు. ఆయన స్ఫూర్తితోనే సుదీర్ఘకాలంగా తాము రాజకీయాల్లో ఉన్నట్లు చెప్పారు. తన తండ్రి అనంత వెంకటరెడ్డి అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా సాధారణ జీవితమే గడిపారని గుర్తు చేసుకున్నారు. అనంతపురం జిల్లా రాజకీయాలంటే కరువు, ఫ్యాక్షన్ గుర్తుకు వస్తాయి. సుదీర్ఘకాలం అనంత వెంకటరెడ్డి గారు రాజకీయాల్లో ఉన్నా ఎక్కడా ఫ్యాక్షన్‌కు తావులేకుండా గడిపారు.

# అమరావతి టూ బెంగళూరు
# గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణ పనులు ప్రారంభం

కార్యక్రమంలో పాల్గొన్న పుట్టపర్తి ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి,సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ ఆర్ జె రత్నాకర్ గారు , రాజ్ పత్ ఇన్ ప్రా కాన్ సంస్థ ఎండీ జగదీష్ కదం కుటుంబ సభ్యులు,హైవే అధికారులు

– పుట్టపర్తి నియోజవర్గం సాదార్ల పల్లి సమీపంలో మొదలైన పనులు




**అంకుశం ప్రతినిధి పుట్టపర్తి : జనవరి05:** బెంగళూరు టు విజయవాడ ఆర్థిక కారిడార్ గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణ పనులను పుణె కు చెందిన రాజ్ పత్ ఇన్ ప్రా కాన్ సంస్థ ఆధ్వర్యంలో ప్రపంచ గిన్నిస్ వరల్డ్ రికార్డు ను సొంతం చేసుకొనే పనుల్లో భాగంగా చేపట్టిన ఈగ్రీన్ ఫీల్డ్ హైవే రోడ్డు నిర్మాణ పనుల శంకుస్థాపన కార్యక్రమానికి పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి సత్యసాయి మేనేజింగ్, ఆర్జే రత్నాకర్ ,రాజ్ పత్ ఇన్ ప్రా కాన్ సంస్థ సిఎండి జగదీష్ కదర్ మోహన్ కధర్ ఆర్యన్ కదర్, ప్రియా కదర్ తోపాటు హైవే అధికారులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ముందుగా పేద పండితుల మంత్రోశ్చరణల మధ్య స సంస్థ సిఎండి జగదీష్ కదర్ కుటుంబ సభ్యులు, ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ,ఆర్ జె రత్నాకర్,లు ప్రత్యేక పూజలు నిర్వహించి పనులు ప్రారంభించారు. ప్రపంచ ఆధ్యాత్మిక కేంద్రమైన పుట్టపర్తి సత్యసాయి జిల్లాలో పుట్టపర్తి మండలం సాధార్లపల్లి వద్ద నుంచి ముదిగుబ్బ మండలం మొలకల వేముల వరకు నిరంతరాయంగా రోడ్డు పనుల నిర్మాణాన్ని చేపట్టే విధంగా సోమవారం ప్రారంభోత్సవ పనులను వారు ప్రారంభించారు. సత్యసాయి బాబా ఆశీస్సులతో పుట్టపర్తి నియోజవర్గం లో ఈ రికార్డు పనులు ప్రారంభం కావడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నానని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు.సత్యసాయి బాబా 100 వ శత జయంతి వేడుకల సందర్భంగా ఈ గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణ పనులు ఇక్కడ చేపట్టడం ఎంతో అభినందనీయం అన్నారు.ఈ నిర్మాణ పనులు 6లైన్లతో ఇరువైపుల 56 కి.మీ రహదారి పనులు సుమారు 153 కి మీ. ఈనెల 11 లోపు పూర్తి చేసేలా రికార్డు స్థాయిలో పనులు చేపట్టాలని సంస్థ భావించడం ఎంతో అభినందనీయం అన్నారు. గతంలో ఈ సంస్థ ఆధ్వర్యంలో దేశంలో మూడు జాతీయ రహదారి పనులు చేపట్టి గిన్నిస్ రికార్డు సొంతం చేసుకుందని గుర్తు చేశారు. అదే రికార్డును బద్దలు కొట్టడానికి పుట్టపర్తి నియోజకవర్గంలో రాజ్ పత్ ఇన్ ప్రా కాన్ సంస్థ ఈ గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణ పనులు సకాలంలో పూర్తి చేసి ప్రజలకు మంచి రవాణా సౌకర్యాన్ని కల్పించి మరెన్నో పనులు చేపట్టాలని కోరారు. మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ, రాజ్ పత్ ఇన్ ప్రా కాన్ సంస్థ ఆధ్వర్యంలో సత్యసాయి జిల్లా పుట్టపర్తి నియోజవర్గం లో రికార్డు పనులు చేపట్టడం ఎంతో అభినందనీయం అన్నారు. ఈ సంస్థ ఆధ్వర్యంలో సత్యసాయి బాబా 100 వ జయంతి వేడుకల్లో వివిధ అభివృద్ధి పనుల్లో భాగస్వాములు కావడం మళ్లీ ఈరోజు ప్రపంచం గిన్నిస్ ప్రపంచ గిన్నిస్ రికార్డు సాధించేలా బెంగళూరు టు విజయవాడ ఆర్థిక కారిడార్ జాతీయ రహదారి నిర్మాణ పనులు చేపట్టడం అత్యంత గర్వకారణం అన్నారు. ఈ కార్యక్రమంలో రాజ్ పత్ ఇన్ ప్రా కాన్ సంస్థ అధికారులు , జాతీయ రహదారుల కేంద్ర అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు కూటమి పార్టీల నాయకులు సామకోటి ఆదినారాయణ, నాయక్,ఇతర నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేసిన దగ్గుపాటి ప్రసాద్

– మొత్తం 22మందికి రూ.19.49లక్షల చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే






**అంకుశం న్యూస్ అనంతపురం జనవరి 5:** వైసీపీ ప్రభుత్వంలో విద్య, వైద్యం విషయంలో కూడా రాజకీయాలు చేశారని.. కూటమి ప్రభుత్వంలో అలాంటివి వాటికి తావు ఉండదని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. అర్బన్ టీడీపీ కార్యాలయంలో ఆయన సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. 23వ విడుతలో భాగంగా మొత్తం 22మందికి రూ.19.49లక్షల చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. చెక్కులు అందుకున్న లబ్ధిదారులు ముఖ్యమంత్రికి, మంత్రి నారా లోకేష్, ఎమ్మెల్యే దగ్గుపాటికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ గత ఐదేళ్ల వైసీపీ పాలనలో కోటి రూపాయలు కూడా సీఎంఆర్ఎఫ్ ద్వారా చేయలేదన్నారు. కానీ 18నెలల కాలంలోనే 400మందికి పైగా రూ.4.25కోట్లు అందజేసినట్టు చెప్పారు. పేదల ఆరోగ్యం పట్ల మాకున్న చిత్తశుద్ధి ఇది అన్నారు. అంతే కాకుండా గతంలో వైసీపీ వారికే సీఎంఆర్ఎఫ్ ద్వారా సాయం చేశారని..ఇప్పుడు పార్టీలకతీతంగా సాయం చేస్తున్నట్టు చెప్పారు. విద్య, వైద్యం విషయంలో రాజకీయాలు ఉండకూడదని ముఖ్యమంత్రి చంద్రబాబు మొదటి నుంచి చెబుతున్నారన్నారు. అందుకే తాము ఎవరికి ఏ కష్టం ఉందన్నా ముందుంటున్నామన్నారు. అవసరమున్న వారికి వైద్యం, అందరికీ విద్య అందాలన్నదే తమ లక్ష్యమని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు కోనంకి గంగారామ్, డైరెక్టర్లు పిఎల్ఎన్ మూర్తి, బొమ్మినేని శివ, పోతుల లక్ష్మీనరసింహులు, పరమేశ్వర్, కార్పొరేటర్ జనబలం బాబా, టిడిపి నాయకులు సాకే లక్ష్మీనరసింహ, సాకే జయప్ప, కాయగూరల శ్రీధర్, గుర్రం నాగభూషణం, రాయల్ మధు, పొట్లూరి కేశవ నాయుడు, వన్నురప్ప, బండి కాశీ విశ్వనాథ్, జోగి రాజేంద్ర, శిరిసాల భాస్కర్, డాక్టర్ హరి, పావురాల శేఖర్, భక్తవస్తలం నాయుడు, ఈడిగ నాగభూషణం,బోయ నాగరాజు, శ్రీనివాస్ గౌడ్, పుల్లన్న, టైలర్ శ్రీన, నూర్, ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

## సేవాసంస్థ ఆధ్వర్యంలో దివ్యాంగుల పిల్లలకు పౌష్టికాహారం బుక్స్ స్టేషనరీ పంపిణీ

సత్తి గంగిరెడ్డి పుట్టినరోజు సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు




**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్:** రైజింగ్ హ్యాండ్స ఫర్ హోప్ స్వచ్ఛంద సేవాసంస్థ ఆధ్వర్యంలో అనపర్తి భవిత సెంటర్ లో దివ్యాంగుల పిల్లలకు బిర్యాని, పుస్తకాలు స్టేషనరీ, పౌష్టికాహారం రొట్లు రాస్కు పాలు బిస్కెట్స్ పంపిణి చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్ నల్లమిల్లి ఆదిరెడ్డి, మాస్టర్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## వికసిత్ భారత్ - గారంటీ ఫర్ రోజ్ ఘర్ అండ్ అజీవిక మిషన్ గ్రామీణ్ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే నల్లమిల్లి

– గతంలో 100 పనిదినాలు ప్రస్తుతం 125 పనిదినాలుగా మార్పు



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్:** వికసిత్ భారత్ – గారంటీ ఫర్ రోజ్ ఘర్ అండ్ అజీవిక మిషన్ గ్రామీణ్ కార్యక్రమంలో పాల్గొన్న శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి సభలో మాట్లాడుతూ... ప్రస్తుత ఉపాధి హామీ పథకాన్ని లోపాలు లేకుండా చేయాలని లక్ష్యంతో కేంద్రం కొత్త చట్టాన్ని తీసుకువచ్చిందని గతంలో ప్రతి వేతన్దారుడికి 100 పని దినాలు కల్పిస్తే ప్రస్తుతం 125 రోజులకు పెంచనున్నట్లు తెలిపారు.అదే విధంగా పని దినాలు తగ్గితే నిరుద్యోగ భృతి ఇచ్చే విధంగా మార్పు చేయడం జరిగింది. నరేగా వల్ల రైతులకు ఇబ్బందులు కలుగుతున్న నేపథ్యంలో వ్యవసాయ సీజన్లో 60 రోజులు పని దినాలు చెప్పకూడదనేది కొత్త చట్టంలో తీసుకురావడం జరిగిందన్నారు. జల సంరక్షణ, మౌలిక సదుపాయాలు, భూగర్భ జల సంరక్షణ, గెడ్డింగ్ కి సౌకర్యాలు ఏర్పాటు చేసుకోవలనే లక్ష్యాలు పెట్టుకోవడం జరిగిందన్నారు. నరేగా నిధులతో గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తున్నట్లు తెలిపిన అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి. ఈ కార్యక్రమంలో అనపర్తి నియోజకవర్గం కూటమి నాయకులు,కుతుకులూరు గ్రామ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే వేగుళ్ళను పూల రథం పై
# ఊరేగించిన మండపేట ప్రజలు

– పెద్ద ఎత్తున జన సమూహం...
– ఎమ్మెల్యే వేగుళ్ళ కు అపూర్వ స్వాగతం
– ఏ నాయకుడికి దక్కని గౌరవం
– చరిత్ర లో చిరస్తాయి గా నిలిచే వ్యక్తిత్వం




**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్:** పార్టీలకు కులమతాలకు అతీతంగా మండపేట ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావుకు ప్రజలు అపూర్వ స్వాగతం పలికారు.మండపేట నియోజకవర్గాన్ని డాక్టర్ బి అర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా నుండి రాజమహేంద్రవరం కేంద్రంగా ఉన్న తూర్పు గోదావరి జిల్లాలో విలీనం చేయడం లో ఒకే ఒక్కడు చందన వ్యవహరించి అసాధ్యాన్ని సుసాధ్యం చేసిన ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు చరిత్ర లో నిలిచిపోతారు. మండపేట జె ఏ సి ఆద్వర్యంలో ఆదివారం జరిగిన పౌర సన్మానం కు ఆయనను ఘనంగా స్వాగతం పలికారు. ఆయనకు జనం అపూర్వ స్వాగతం పలికారు. గతంలో ఇక్కడ ఏ నాయకుడికి దక్కని విధంగా వేగుళ్ళ కు గౌరవం దక్కింది. ఆయన చరిత్ర లో చిరస్తాయి గా నిలిచిపోతారు. పౌర సన్మానం కు ముందు కపిలేశ్వరపురం రోడ్ లో వున్న ఆయన ఇంటికి జె ఏ సి చైర్మన్ కామన ప్రభాకరరావు, సభ్యులు కోన సత్యనారాయణ, శివకోటి శేష సుబ్రమణ్యం, నల్లమిల్లి వీర్రెడ్డి, మల్లిపూడి గణేష్, ధూళి జయరాజు, మల్లివలస గణపతి, ఎండి అతవూర్ రెహమాన్, రెడ్డి ప్రసాద్, నామాల చంద్రరావు, బండి గోవిందు, గోడవర్తి రామచంద్రరావు ఇతర సభ్యులు చేరుకున్నారు. వేద మంత్రాలతో ఆయనను తోడ్కొని వచ్చారు. ప్రత్యేకంగా రూపొందించిన పులా రథం పై ఆయన ఆశీస్సులు అయ్యారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున బాణా సంచా కాల్చారు. ఆయన ఇంటి నుండి వేదిక వున్న టౌన్ హాల్ వద్దకు చేరేసరికి గంట కన్నా ఎక్కువ సమయం పట్టింది. దారి పొడవునా అభిమానులు ఆయన కు నీరాజనం పలుకుతూ స్వాగతం పలికారు. సభ వేదిక చేరుకున్న ఆయన్ను పలువురు అభినందించారు.



ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా రూరల్ టౌన్ సి ఐ లు దొర రాజు, సురేష్ లు బందోబస్తు నిర్వహించారు.

## రుక్మిణీ సత్యభామ సమేత శ్రీ వేణుగోపాలస్వామి పూజా కార్యక్రమం లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే సత్తి దంపతులు



**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్:** అనపర్తి మండలం మహేంద్రవాడ గ్రామంలోని రుక్మిణీ సత్యభామ సమేత శ్రీ వేణుగోపాలస్వామి ఆలయంలో కర్రి రామకృష్ణారెడ్డి నిర్వహిస్తున్న లక్ష తులసి పూజా కార్యక్రమంలో అనపర్తి మాజీ శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి శ్రీమతి ఆదిలక్ష్మి దంపతులు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.

## జన్మభూమి సూపర్ ఫాస్ట్ ఎక్స్ ప్రెస్ హాల్ట్ తో ఈప్రాంత చిరకాల కోరిక నెరవేర్చిన ఎమ్మెల్యేగా నల్లమిల్లి




**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్:** అనపర్తి లో రేపు అనపర్తి రైల్వే స్టేషన్ లో "జన్మభూమి సూపర్ ఫాస్ట్ ఎక్స్ ప్రెస్ హాల్ట్" ప్రారంభం నేపథ్యంలో అనపర్తి రైల్వే స్టేషన్ వద్ద బహిరంగ సభ ప్రాంతాన్ని సందర్శించి, హల్ట్ ప్రారంభోత్సవ ఏర్పాట్లను పరిశీలించిన అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి.ఇంకా అనపర్తి నియోజకవర్గ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# మైండ్ మారథాన్ క్విజ్ పోటీలలో మేధోశక్తిని చాటడం అభినందనీయం

**-మాంటిస్సోరి పాఠశాల ఎండీ కృష్ణభరత్, కరస్పాండెంట్ కృష్ణసమీరా**

**రాప్తాడు, అంకుశం న్యూస్, జనవరి 5:** మద్రాస్ ఐ.ఐ.టి యూనివర్సిటీలో ప్రతి ఏటా 2 నుండి 4 తేదీ వరకు నిర్వహించే శాస్త్ర జూనియర్స్ 2026 మైండ్ మారథాన్ క్విజ్ పోటీలలో మేధోశక్తిని చాటిచెప్పి అత్యంత ప్రతిభ కనబరచారని మాంటిస్సోరి పాఠశాల ఎండీ కృష్ణభరత్, కరస్పాండెంట్ కృష్ణసమీరా తెలిపారు. ఈసందర్భంగా పాఠశాలలో సోమవారం వారు మాట్లాడుతూ 18 ఐ. ఐ. టి జాతీయ స్థాయి పరిశోధన కేంద్రాలు కలిగిన ఈ విశ్వవిద్యాలయంలో నిర్వహించిన క్విజ్ పోటీల్లో వివిధ ప్రాంతాలకు చెందిన 200 మంది విద్యార్థులు పాల్గొనగా తమ పాఠశాల విద్యార్థులు ప్రతిభ చాటి ప్రథమ బహుమతి రితికా, సంజన, నిత్య, ద్వితీయ బహుమతి జి. అన్విత, భావన, సాయి ప్రణశ్య, తృతీయ బహుమతి ఎన్.శృతికీర్తన, ఎన్.లిపి, బి. చరిత అందుకున్నారు. మా విద్యార్థులు దేశస్థాయిలో రాణించారంటే వారిలోని ప్రతిభను గుర్తించడంలో సఫలీకృతమయ్యామన్నారు.




విద్యతో పాటు నైతికతను సృజనాత్మకతను ప్రోత్సహించడం తమ లక్ష్యమన్నారు. ఇలాంటి పోటీలలో పాల్గొనేలా చేయడం మా విద్యా ప్రణాళికలో భాగమని, ప్రతి విద్యార్థిలోని నైపుణ్యాలను, సామర్థ్యాలను మెరుగుపరచడం తమ బాధ్యత అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ప్రతాప్ రెడ్డి , కళాశాల ఇంచార్జ్ మధు, మాథ్స్ హెచ్ .ఓ .డి ఫక్రుద్దీన్ , సైన్స్ ఉపాధ్యాయులు పక్కిరయ్య తదితరులు పాల్గొన్నారు.


# కరువు నేలలో అరటి సాగులో సిరులు

**-మెళకువలతో అధిక దిగుబడులు**

**-ఆరెకరాల్లో సాగు.. 150టన్నుల దిగుబడి అంచనా**

**-రైతులకు ఆదర్శంగా నిలుస్తున్న ధర్మవరపు మురళీ**

**రాప్తాడు అంకుశం న్యూస్ జనవరి 5:** కరువు జిల్లాగా పేరు గాంచిన అనంతపురంలో సాంప్రదాయ పంటలకు స్వస్తి పలికి వాణిజ్య పంటల వైపు రైతులు దృష్టి సారిస్తున్నారు. మెళకువలతో కరువు నేలలో అరటి సాగులో సిరులు కురిసేలా అధిక దిగుబడులు సాధిస్తున్నారు. దేశంలోనే అత్యల్ప వర్షపాతం నమోదయ్యే అనంతపురం జిల్లా కరువు జిల్లాగా పేరుపొందింది. అయితే ఇక్కడి రైతులు పంటల్లో సరైన మెలకువలు పాటిస్తుండడంతో వివిధ రకాల పండ్లు, కూరగాయల ఉత్పత్తిలో అగ్రగామిగా ఉంది. దీంతో అనంతపురం జిల్లాను ఫ్రూట్ బౌల్ ఆఫ్ ఏపీగా పిలుస్తారు. ఎందుకంటే ఈ జిల్లాలో కరువు పరిస్థితుల్లో కూడా ఉద్యాన పంటల సాగుచేసి అభివృద్ధిలో గణనీయమైన పురోగతి సాధిస్తోంది. ఇందులో భాగంగా అరటి సాగు విస్తీర్ణం ఇటీవల కాలంలో భారీగా పెరిగినా కొంతమంది రైతులు సరైన యాజమాన్య పద్ధతులు పాటించకపోవడంతో నష్టాలు వచ్చి అప్పులబారిన పడుతున్నారు. అయితే రాప్తాడు మండలం ఎం. బండమీదపల్లి గ్రామంలో ఎమ్మెల్యే పరిటాల సునీత సోదరుడు ధర్మవరపు మురళీ సాగుచేసిన పంటలో మేలైన యాజమాన్య పద్ధతులు నిర్ణీత సమయంలో ఎరువులు వాడటం వలన మంచి దిగుబడి సాధించారు. పిలకలు నాటినప్పటి నుంచి విక్రయించేదాకా జాగ్రత్తలు తీసుకుంటే మంచి దిగుబడులు సాధించవచ్చని నిరూపిస్తున్నారు. తన ఆరు ఎకరాల పొలంలో 11 నెలల క్రితం రూ.9లక్షల పెట్టుబడితో 8000మొక్కలు నాటారు. ఉద్యాన శాఖ అధికారుల సలహాలు, సూచనలు పాటించి కంటికి రెప్పలా కాపాడడంతో మంచి దిగుబడి వచ్చింది. ఇప్పుడు మార్కెట్లో మంచి డిమాండ్ ఉండడంతో వ్యాపారులు కొనుగోలు చేసేందుకు ఆసక్తి చూపుతున్నారు. ధర్మవరపు మురళీ మాట్లాడుతూ తాను అరటిసాగులో ప్రతి మొక్కకు సిఫారసు చేసిన ఎరువును ఎంచుకున్న రకం, సాగుచేస్తున్న నేలను అనుసరించి అందించాను. ఆరెకరాల్లో సాగు చేసిన పంటకు 150టన్నుల దిగుబడి వస్తుంది. ఉద్యాన అధికారి దివ్య మాట్లాడుతూ మొక్కలు నాటినప్పుడు మొదటి దశలో ఎరువుల అవసరం తక్కువగా ఉంటుంది. మొక్కలు పెరిగే కొద్ది ఎక్కువ దఫాల్లో సిఫార్సు చేసిన ఎరువుల మోతాదును పెంచుకోవాలి. అరటిసాగులో అవసరాన్ని బట్టి డ్రిప్ పద్ధతిలో నీటి తడులను అందించాలి. సమతుల సమగ్ర ఎరువుల యాజమాన్యం చేపడితే మంచి దిగుబడులు సాధించవచ్చు. మొక్కలకు నిర్దేశించిన సమయంలో పోషకాలు ఇవ్వడం వల్ల మంచి ప్రయోజనం చేకూరుతుందన్నారు.





## స్వర్ణ గ్రామాల అభివృద్దే లక్ష్యం

**-ఎంపీడీఓ బి.విజయలక్ష్మి**



**రాప్తాడు అంకుశం న్యూస్ జనవరి 5:** గ్రామాలను పరిశుభ్రంగా ఉంచి గుంతలు లేని రోడ్లుగా తీర్చిదిద్ది స్వర్ణ గ్రామాలుగా అభివృద్ధి చేయడమే లక్ష్యమని ఎంపీడీఓ బి.విజయలక్ష్మి తెలిపారు. సోమవారం గ్రామ పంచాయతీలో పల్లె పండుగ 2.0 లో భాగంగా రూ.11.5 లక్షల రూపాయలు ఉపాధి హామీ పథకం నిధులతో కొత్తగా నిర్మించనున్న సీసీ రోడ్లకు భూమి పూజ చేశారు. అదేవిధంగా ఉపాధి హామీ చట్టాన్ని మార్పు చేసినందున, నూతన నామకరణంతో వచ్చిన వికసిత్ భారత్ పేరుతో వికసిత్ భారత్ గ్రామీణ రోజ్ గార్ అజీవిక మిషన్ (వి.బి.జి.రామ్ జి లో వచ్చిన నూతన మార్పులను గ్రామ ప్రజలకు తెలియజేసే ఉద్దేశంతో మరియు స్వచ్ఛ ఆంధ్ర లో భాగంగా పారిశుద్ధ్యం పై ప్రజలకు అవగాహన కల్పించారు. రాప్తాడు గ్రామ పంచాయతీ నాగలకట్ట, అన్ని గ్రామ పంచాయతీల యందు పంచాయతీ కార్యదర్శి, సర్పంచుల ఆద్వర్యంలో గ్రామ సభలు నిర్వహించారు. డిప్యూటీ ఎంపీడీఓ బి. అశోక్ బాబు, పీఆర్ ఏఈ కిషోర్ బాబు, ఏపీఓ సావిత్రి, పీడీఓ శమంతకమణి, సర్పంచ్ తిరుపాల్, మండల కన్వీనర్ పంపు కొండప్ప, ప్రధాన కార్యదర్శి దగ్గుపాటి శీనా, సొసైటీ చైర్మన్ మరూరు గోపాల్, మాజీ కన్వీనర్ సాకే నారాయణస్వామి, పంపు ఇంద్ర, క్లస్టర్ ఇంఛార్జులు సోమర నారాయణస్వామి, సీసీ రాము, ఫీల్డ్ అసిస్టెంట్ తలారి శివ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ఫిర్యాదుల పరిష్కారంలో అలసత్వం వీడాలి..






**- జిల్లా ఇంచార్జి కలెక్టర్ శివ్ నారాయణన్ శర్మ**

**- పిజిఆర్ఎస్ కు వివిధ రకాల అర్జీలు 629..**

**అంకుశం న్యూస్ అనంతపురం, జనవరి 5 :** అర్జీలనుసకాలంలోపరిష్కరించాలని, పరిష్కార ప్రక్రియలో ఆయా శాఖల అధికారులు నిర్లక్ష్యం వీడాలనిజిల్లా ఇంచార్జి కలెక్టర్ శివ్ నారాయణన్ శర్మ పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవన్ లో సమావేశం మందిరంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని ఆయా మండలాల నుంచి వివిధ రకాల సమస్యలతో వచ్చిన అర్జీదారుల నుండి జిల్లా ఇంచార్జి కలెక్టర్ తో పాటు అర్జీలను స్వీకరించే కార్యక్రమంలో డిఆర్ఓ మలోల, అనంతపురం ఆర్డీవో కేశవ నాయుడు, కళ్యాణ్ దుర్గం ఆర్డీవో వసంత బాబు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు ఆనంద్ , రామకృష్ణారెడ్డి, మల్లికార్జునుడు రామ్మోహన్ ఫిర్యాదులను స్వీకరించారు. జిల్లానలు మూలల నుండి వివిధ రకాల అర్జీలు 629 దాకా వచ్చాయి. ఈ కార్యక్రమంలోవివిధ శాఖల జిల్లా అధికారులు , అర్జీదారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఇన్చార్జి కలెక్టర్ మాట్లాడుతూ పిజిఆర్ఎస్ అర్జీలను నాణ్యతగా పరిష్కరించడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక అర్జీలకు సంబంధించిన ఆడిట్ ను జిల్లా అధికారులు ప్రాధాన్యతగా పూర్తి చేయాలని, ఇందులో నాణ్యత తో కూడిన చర్యలను చేపట్టి బియాండ్ ఎస్ఎల్ఏ లేకుండా ఆయా సమస్యలను పరిష్కరించాలని సూచించారు. ప్రతి అర్జీకి ఎండార్స్మెంట్ తప్పనిసరిగా ఇవ్వాలని ఆదేశించారు. మునిసిపల్, రెవెన్యూ, పోలీసు తదితర శాఖల లో పెండింగ్ లో ఉన్న సమస్యలను సత్వరమే పూర్తి చేయాలని అలాగే సీఎంఓ ఎమ్మెల్యే ఎంపీ ఎమ్మెల్సీ తదితర పెండెన్సీ ఫిర్యాదులను కూడా వెంటనే పరిష్కరించాలన్నారు. మండల స్థాయి అధికారులు కూడా పిజిఆర్ఎస్, రీ సర్వే పనులను ఎప్పటికప్పుడు పరిష్కారానికి వీలైనంతగా కృషి చేయాలన్నారు. భూ సమస్యల పరిష్కారం మే ప్రభుత్వ లక్ష్యం...

## 'భోగాపురం' నిర్మాణం క్రెడిట్ అంతా సీఎం చంద్రబాబుదే..

**- రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ**

**- ఘనంగా బెస్త, షేక్ కార్పొరేషన్ల పాలకమండళ్ల ప్రమాణస్వీకారం**

**అంకుశం ప్రతినిధి విజయవాడ జనవరి 5:** భోగాపురం ఎయిర్ పోర్ట్ నిర్మాణం క్రెడిట్ మొత్తం సీఎం చంద్రబాబుదేనని, జగన్ ఫేక్ ప్రచారం మానుకోవాలని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత స్పష్టంచేశారు. జగన్ కు దమ్ముంటే భోగాపురం ఎయిర్ పోర్ట్ నిర్మాణంపైనా, రాయలసీమ ఎత్తిపోతల పథకం నిలిచిపోవడంపైనా అసెంబ్లీలో చర్చకు రావాలని సవాల్ విసిరారు. తన నీలి మీడియాలో తప్పుడు ప్రచారాలు చేయడం సరికాదని, పద్ధతి మార్చుకోకపోతే ఇబ్బందులు తప్పవని జగన్ మంత్రి సవిత హెచ్చరించారు. విజయవాడలోని గొల్లపూడి బీసీ భవన్ లో బెస్త కార్పొరేషన్, షేక్ కార్పొరేషన్ పాలక మండళ్ల ప్రమాణ స్వీకారలకు మంత్రి హాజరయ్యారు. ఈ సందర్భంగా నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ, భోగాపురం విమానాశ్రయ నిర్మాణంలో కర్త, కర్మ, క్రియ అంతా టీడీపీ ప్రభుత్వం, సీఎం చంద్రబాబునేని తేల్చి చెప్పారు. భోగాపురం ఎయిర్ పోర్టు నిర్మాణానికి శంకుస్థాపన చేసింది కూడా సీఎం చంద్రబాబేనన్నారు. శనివారం భోగాపురం ఎయిర్ పోర్టు విమానం ల్యాండ్ అయ్యిందని, ఉత్తరాంధ్ర ప్రజల్లో కళ్లల్లో ఆనందం వెల్లివిరిసిందని అన్నారు. మరో ఆరు నెలల్లో ఎయిర్ పోర్టు ప్రారంభించి, జాతికి అంకితం చేయనున్నట్లు మంత్రి సవిత తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే నరేంద్రవర్మ, బెస్త కార్పొరేషన్ చైర్మన్ బి.శ్రీధర్, షేక్ కార్పొరేషన్ ముక్తాయర్ సహా పలు కార్పొరేషన్ల చైర్మన్లు పేరేపి ఈశ్వరరావు, కొల్లు పెద్దిరాజు, సీహెచ్.పాపారావు, పలువురు డైరెక్టర్లు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





## త్యాగరాజ ఆరాధన ఉత్సవాల్లో మూడో రోజు ఆకట్టుకున్న ఆధ్యాత్మిక ప్రవచనం

**- ముఖ్యఅతిథిగా డాక్టర్ తేతలి వెంకట రామిరెడ్డి**



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ :** శ్రీ శారద సంగీత కళా సమితి అనపర్తి వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 27వ శ్రీ త్యాగరాజ స్వామి వారి ఆరాధన ఉత్సవాలు స్థానిక టీటీడీ కల్యాణ మండపంలో మూడవ రోజు కార్యక్రమంగా ఆధ్యాత్మిక ప్రవచనం జరిగింది. ఆర్ష విద్యా తపస్వి బిరుదాంకితులు బ్రహ్మశ్రీ పసర్లపాటి శ్రీనివాస బంగారయ్య శర్మ ద్వారా ఆది శంకరులు శ్రీ శృంగేరి శారదాపీఠ వైభవం అనే అంశం మీద అద్భుతమైన ఆధ్యాత్మిక ప్రవచనం భక్తులను ఆకట్టుకుంది ఈ కార్యక్రమం ప్రముఖ నేత్ర వైద్యులు డాక్టర్ తేతలి సత్యనారాయణ రెడ్డి సౌజన్యంతో నిర్వహించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమములో ముఖ్యఅతిథిగా డాక్టర్ తేతలి వెంకట రామిరెడ్డి, అతిథిగా పడాల మేఘసుందర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సమితి అధ్యక్షులు తమలంపూడి చినఆదిరెడ్డి ఉపాధ్యక్షులు మురళీమోహన్ బాలకృష్ణారెడ్డి సభ్యులు తాడి శ్రీనివాస రెడ్డి తమలంపూడి వీర రాఘవరెడ్డి చీకట్ల కృష్ణమూర్తి తో పాటు విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



## ధర్మవరంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన పరిటాల శ్రీరామ్

**- మొత్తం 33మందికి రూ.12.90లక్షల చెక్కులు అందజేత**





**అంకుశం న్యూస్ అనంతపురం జనవరి 5 :**శ్రీ సత్య సాయి జిల్లా ధర్మవరం నియోజకవర్గంలోని నిరుపేదలకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను ధర్మవరం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి పరిటాల శ్రీరామ్ పంపిణీ చేశారుఅధికారంలో ఉన్నప్పుడు బెదిరింపులు, దౌర్జన్యాలతో పెట్టుబడులు రాకుండా చేశారని.. ఇప్పుడు అధికారం పోయాక కూడా అదే దోరణితో వ్యవహరిస్తున్నారని వైసీపీ అధినేత జగన్ పై ధర్మవరం తెదేపా ఇన్చార్జి పరిటాల శ్రీరామ్ విమర్శలు చేశారు. ధర్మవరం పార్టీ కార్యాలయంలో ఆయన సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. తాడిమర్రి, ధర్మవరం, బత్తలపల్లి, ముదిగుబ్బ మండలాలకు చెందిన 33మంది లబ్ధిదారులకు 12లక్షల 90 వేల రూపాయల విలువైన చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయా మండలాలు, గ్రామాల ముఖ్య నాయకుల పాల్గొన్నారు. చెక్కులు అందుకున్న లబ్ధిదారులు శ్రీరామ్ తోపాటు ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ అత్యవసర పరిస్థితుల్లో ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్లి ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న వారిని సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆదుకుంటున్నట్టు చెప్పారు. ఇప్పటి వరకు ధర్మవరం నియోజవర్గంలో మా ద్వారా 246మందికి రూ.1.70కోట్ల రూపాయల చెక్కులు అందజేశామన్నారు. ఇంత పెద్ద ఎత్తున సాయం చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబుకు ప్రజల తరుపున కృతజ్ఞతలు తెలియజేశారు. పేద వర్గాలను దృష్టిలో ఉంచుకుని.. మెడికల్ కళాశాలల నిర్మాణాన్ని వేగవంతంగా చేయాలని పీపీపీ మోడల్లో చేపడితే దాన్ని జగన్ రెడ్డి అడ్డుకుంటున్నారన్నారు. టెండర్ల ప్రక్రియలో పాల్గొంటే అరెస్టులు చేస్తామని బెదిరిస్తున్నారన్నారు. ఇప్పటికే ప్రజలు 11సీట్లకు పరిమితం చేశారని.. రానున్న రోజుల్లో అవి కూడా లేకుండా చేస్తారని శ్రీరామ్ అన్నారు....

## ప్రజల సమస్యలను నాణ్యతగా పరిష్కరించాలి

**- జిల్లా కలెక్టర్ ఏ.శ్యాంప్రసాద్**



**అంకుశం ప్రతినిధి పుట్టపర్తి, జనవరి 5:** పిజిఆర్ఎస్ కార్యక్రమం ద్వారా స్వీకరించిన అర్జీలను ప్రజల సంతృప్త స్థాయి పెరిగేలా త్వరితగతిన నాణ్యతగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఏ.శ్యాంప్రసాద్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలు నందు... ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో కలెక్టర్ తో పాటు జాయింట్ కలెక్టర్ ఎం మౌర్య భరద్వాజ్, డిఆర్వో సూర్యనారాయణ రెడ్డి, ఆర్డీఓ సువర్ణ ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.... పిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు .. క్షేత్ర స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేయాలన్నారు. అర్జీదారుడు సంతృప్తిచెందేలా నిర్ణీత గడువులోపు అర్జీలను తప్పనిసరిగా పరిష్కరించాలని ఆదేశించారు. పెండింగ్ దరఖాస్తులు, బియాండ్ ఎస్ఎల్ఏ, రీఓపెనింగ్.. లేకుండా అర్జీదారుడు సంతృప్తి చెందేలా అర్జీలను పరిష్కరించాలన్నారు. అనంతరం అర్జీదారులనుండి వారు అర్జీలను స్వీకరించారు.ఈ కార్యక్రమంలో నేడు మొత్తం 492 అర్జీలు రాగా వాటిపై తగు చర్య తీసుకొని పరిష్కరించు నిమిత్తం సంబంధిత శాఖల అధికారులకు కలెక్టర్ ఎండార్స్ చేయడం జరిగింది.

## పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ ను కలిసిన జనసైనికులు వై శ్రీను,రావాడ నాగు



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్:** రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ గా నూతనంగా నియమితులైన శ్రీ కళ్యాణ్ శ్రీనివాసు రాజమండ్రి కార్పొరేషన్ జనసేన అధ్యక్షులు వై శ్రీను, కాకినాడ ఆత్మ కమిటీ చైర్మన్ రావాడ నాగు ,రాష్ట్రహస్త కల డైరెక్టర్ ఆర్డీఎస్ ప్రసాద్ సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు, కేంద్రంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో అభివృద్ధిలో ప్రయాణిస్తుంది అన్నారు, డబల్ ఇంజన్ సర్కస్ అభివృద్ధి, సంక్షేమ పథకాలతో పాలన కొనసాగుతుందన్నారు,